**గౌరవనీయ న్యాయమూర్తి పి. నవీన్ రావు**
**మరియు**
**గౌరవనీయ డాక్టర్ న్యాయమూర్తి జిరాధ రాణి**

**సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెంబరు909/2009**

**తీర్పు:(తీర్పు రాసి** *వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి జి రాధా రాణి)*

హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి 24-07-2009న ఆర్బిట్రేషన్ ఓపి. నెంబరు.1734/2007లో వెలువరించిన ఉత్తర్వుల చట్టబద్ధత , చెల్లుబాటును ప్రశ్నిస్తూ అప్పీలుదారు /పిటిషనరు ఈ సివిల్ మిస్ లేనియస్ అప్పీలు దాఖలు చేశారు.

2. పిటిషనరు వెల్లండి ంచిన వివరాల ప్రకారం క్లుప్తంగా ...1వ ప్రతివాది కంపెనీలో మెసర్స్ సూపర్ సర్వీస్ స్టేషన్ పేరుతో హైదరాబాద్ స్టేషన్ రోడ్డులోని ప్రాంగణం నంబరు .05-03-699/8లో చిన్నపాటి వ్యాపారం నిర్వహించే నిమిత్తం డీలర్ షిప్ అగ్రిమెంట్ తేది .09-01-1976 ప్రకారం పిటిషనరు నియుక్తుడయ్యాడు. సంఘటనలు ఏవైనా జరిగిన పక్షంలో కాంట్రాక్టును రద్దు పరచడానికి ప్రతివాది సంపూర్ణ హక్కులు కలిగి ఉండే విధంగా కాంట్రాక్టు షరతులలో నిర్ధిష్టంగా కొన్ని నిబంధనలు ఏర్పాటు చేయబడ్డాయి . సదరు నిబంధనలలోని 3, 9, 22, 26, 31 మరియు 64 క్లాజుల ప్రకారం , ఏవైనా

సంఘటనలు జరిగినట్లయితే కాంట్రాక్టు ఒప్పందాన్ని ప్రతివాది కంపెనీ రద్దు పరచేందుకు సంబంధించిన కారణాలు తప్ప ఇంకా ఏ విధంగా కాదు.

అయితే ఎటువంటి లిఖిత పూర్వక అనుమతి లేకుండా వ్యాపార సంస్థ నిర్మాణంలో పిటిషనరు మార్పులు చేశారన్న కారణంగా డీలర్ షిప్ ఒప్పందం రద్దు చేయాలని ప్రతిపాదిస్తూ 05-07-2000న ప్రతివాది కంపెనీ పిటిషనరుకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.పిటిషనరు వాదనలు వినిపిస్తూ వ్యాపార సంస్థ నిర్మాణంలో మార్పులు చేయడం లేదా పునర్నిర్మాణం కావించడమన్నది ఎన్నడూ ఒక షరతు కాదని , అది డీలర్ షిప్ ఒప్పందం రద్దు పరచడానికి 1వ ప్రతివాది కంపెనీకి కారణమవుతుందని నివేదించారు.షోకాజ్ నోటీసు జారీ కాక ముందే , పిటిషనరు వ్యాపార సంస్థ స్థితిని నిబంధన 55 (ఎ) ప్రకారం 05-01-2020న పునరుద్ధరించారు. దానితో షోకాజ్ నోటిసు విఫలమౌతుంది.తేది.01-04-1996న జరిగిన పిటిషనరు వ్యాపార సంస్థ నిర్మాణం మరియు పునర్నిర్మాణం గురించి 1వ ప్రతివాది -కంపెనీకి తెలుసు , ప్రతివాది కంపెనీ ప్రవర్తన హక్కు వదులుకోలుకి కారణమవుతుందని , తత్ఫలితంగా ప్రతిబంధకంగా మారుతుందని . పిటిషనరు సంస్థను పూర్వస్థితికి తీసుకురావడం జరిగిందని సూచిస్తూ 10-07-2000న షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చినప్పటికి 22-09-2000న డీలర్ షిప్ ఒప్పందం రద్దు

చేయబడింది.పిటిషనరు హైదరాబాద్ లోని[3] 1వ సీనియర్ సివిల్ జడ్జి , సిటీ సివిల్ కోర్టులో ఓయస్. నెంబరు.1139/2000 దాఖలు చేశారు.

23-02-2004న విషయం మధ్యవర్తిత్వం (ఆర్బిట్రేషన్ ) కోసం అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

3. విషయాన్ని మధ్యవర్తిత్వం (ఆర్బిట్రేషన్) కొరకు అప్పగించిన తర్వాత , పిటిషనరు 20-12-2004న విద్యావంతుడైన మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) వద్ద క్లెయిమ్ స్టేట్ మెంట్ ను దాఖలు చేశారు .ప్రతివాది కంపెనీ సమాధానం /ప్రతికూల ప్రతిపాదన (కౌంటర్ క్లెయిమ్ ) దాఖలు చేసింది .విద్యావంతుడైన మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) క్లెయిమ్ స్టేట్ మెంటు , ప్రతివాది సమాధానం /ప్రతికూల ప్రతిపాదన (కౌంటర్ క్లెయిమ్) మరియు, మౌఖిక లిఖిత పూర్వక వినతులు పరిశీలించిన తర్వాత 09-01-1976 నాటి డీలర్ షిప్ ఒప్పందాన్ని ప్రతివాది 22-09-2000న చేసిన రద్దు డీలర్ షిప్ ఒప్పందం ప్రకారం సమర్ధనియమే అని , డిలర్ షిప్ ఒప్పందాన్ని పునరుద్ధరించాలన్న పిటిషనరుని విన్నపం ఇంకా పిటిషనరుని క్లెయిమ్ నంబర్లు 1 నుంచి 8 వరకు కూడా తిరస్కరిస్తూ మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) తీర్పును వెలువరించారు.

4. సదరు మధ్యవర్తిత్వ (ఆర్బిట్రల్) తీర్పు తేది . 23-07-2007తో

వ్యధితుడై నటువంటి వాడై , పిటిషనరు ఆర్బిట్రేషన్ , కన్సిలి యేషన్ యాక్ట్ 1996 (క్లుప్తంగా 'చట్టం')లోని సెక్షన్ 34 కింద ఆ తీర్పును రద్దు చేసి డీలర్ షిప్ ఒప్పందాన్ని పునరుద్ధరించాల్సిందిగా అభ్యర్థిస్తూ పిటిషనరు ఆర్బిట్రేషన్ ఓపి నెంబరు.1734/2007ను హైదరాబాద్ లోని చీఫ్ జడ్జి, సిటి సివిల్ కోర్టులో దాఖలు చేశారు.

5. వివేకవంతుడైన చీఫ్ జడ్జి మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) 23-07-2007 న వెలువరించిన ఉత్తర్వులను ఖాయ పరుస్తూ సదరు ఓపిని 24-07-2009న కొట్టి వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

6. దానితో వ్యధితుడైనా పిటిషనరు ప్రస్తుత కేసులోని వాస్తవాలకు స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్ లోని సెక్షన్ 14 (1) వర్తించదని ఎందుకంటే అప్పీలుదారు సీనియర్ సిటిజన్ కావడం వల్ల మరియు తనకు జీవనాధారమైన పెట్రోలియం ఔట్ లేట్ పైన వచ్చే ఆదాయం తప్ప మరో ఆధారం ఏమి లేదని , ఆ వ్యాపారాన్ని లేకుండా చేస్తే అది ఆర్టికల్ 21 క్రింద భారత రాజ్యాంగ ఉల్లంఘన కిందకి వస్తుందని మరియు గత 25 సంవత్సరాలుగా దాని మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న ందు వల్ల తనకు జరిగిన అన్యాయాన్ని ఎటువంటి నష్టపరిహారమూ పూరించలేదని పేర్కొంటూ ఈ సి.ఎం.ఏ. దాఖలు చేశాడు.(ఆర్బిట్రేటర్), అదే విధంగా దిగువ కోర్టు, అతను తన వాజ్యంలోను

అలాగే వాదనల సమయంలోనూ లేవనెత్తినే అంశాలను పరిష్కరించడంలో విఫలమయ్యారు.అప్పటి పరిస్థితి డీలర్ షిప్ ఒప్పందంలోని క్లాజ్ 55 (ఎ) ప్రకారం పరిష్కరించబడేలా ఉంది. అంగీకరించినట్లు గానే సదరు లోపాన్ని షోకాజ్ నోటీసు రాక ముందే అతను సరిదిద్దాడు. అందువల్ల రద్దు చేయడానికి కారణం పూర్తిగా చట్ట విరుద్ధమన్నది దిగువ కోర్టులో అతని నిర్దిష్టమైన వాదను మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) తీర్పు (అవార్డు) ఎలాంటి కారణాలు చూపని అ స్పష్టమైన రీతిలో ఉందని మరియు మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) తన కర్తవ్యాన్ని ఉపేక్షించారని దిగువ కోర్టులో ఆయన ప్రత్యేకమైన వాదన .అయితే ఆయన వివాదాంశలను కూడా దిగువ కోర్టు పరిశీలించలేదు. వివేకవంతుడైన జడ్జి వివిధ కాంట్రాక్టు నిబంధనలు మరియు షరతులను అర్థం చేసుకోవడంలో విఫలమయ్యారు . అందువల్ల అది రద్దు చేయడానికి అర్హమైనది.

అతని నిర్ధిష్టమైన కేసు ప్రకారం డీలర్ షిప్ ఒప్పందం యొక్క నిబంధనలు మరియు షరతులు రెండింతలు రెట్టింపని , మొదటి నిబంధనల ఏర్పాటు సదరు సంఘటనలు జరిగినందు వల్ల కాంట్రాక్టును రద్దు చేయడానికి ప్రతివాది కార్పొరేషనుకు స్వత సిద్ధంగానే అధికారం కలిగి ఉంది మరియు రెండవ నిబంధనలు మరియు షరతుల ఏర్పాటు కాంట్రాక్టు లోని క్లాజ్ 55 (ఎ)లో పేర్కొన్న విధంగా నిర్ణీత వ్యవధిలో

సవరించడానికి ఉద్దేశించినది .దురదృష్టవశాత్తు మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) విశ్లేషించడం లోనూ చర్చించడంలోనూ విఫలమయ్యారు మరియు అంశం యోగ్యతల ఆధారంగా న్యాయబద్ధమైన తీర్పును , ఇచ్చే నిమిత్తం వారి ముందు ఉదహరించిన తీర్పులు సయిత o, దిగువ కోర్టు అతను లేవదీసిన అంశాన్ని వ్యక్త పర్చడాన్ని లేక పరిశీలించడాన్ని మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) తీర్పు (అవార్డు) వెలువరించే సమయంలో ఎలాంటి కారణం గానూ చూపలేకపోయారు , అందువల్ల మధ్యవర్తి (ఆర్బిట్రేటర్ ) వెలువరించిన తీర్పు అదేవిధంగా దిగువ కోర్టు తీర్పు కొట్టివేయడానికి అర్హమైనవి.

7. అప్పీలుదారు తరపున విద్యావంతుడైన సీనియర్ న్యాయవాది మరియు ప్రతివాదుల తరపున విద్యావంతుడైన న్యాయవాది వాదనలను విన్నాము.

8. 09-01-1976 నాటి డీలర్ షిప్ ఒప్పందాన్ని పరిశీలించిన తర్వాత క్లాజ్ నంబర్లు 9, 22, 26 మరియు 31 వంటి వివిధ క్లాజులు నిబంధనల పరిమితులు ఉల్లంఘించిన పక్షంలో కాంట్రాక్టును రద్దు చేయడం అనివార్యం .05-07-2000న ప్రతివాది జారీ చేసిన షోకాజ్ నోటీసు , ఏకైక యజమాన్యాన్ని భాగస్వాములుగా చేర్చడం ద్వారా భాగస్వామ్య వ్యాపార సంస్థగా మార్చడానికి 27-03-1993 నాటి భాగస్వామ్య ఒప్పందం ఆధారంగా డీలర్ షిప్ అగ్రిమెంట్

ఉల్లంఘిస్తూ మరియు ఒక భాగస్వామిని తొలగించి అతని స్థానంలో 1996 సంవత్సరంలో ఇంకొకరిని నియోగించడం ద్వారా మరియు భాగస్వాములను కొందరిని తొలగించి వాళ్ల స్థానంలో మరి కొందరిని 1998 మరియు 1999లో నియోగించడం ద్వారా మళ్లీ వ్యాపార సంస్థ నిర్మాణాన్ని మార్చడం మరియు సదరు డీలర్ షిప్ పునరుద్ధరణ కార్పొరేషన్ లిఖిత పూర్వక అంగీకారం లేకుండా మూడు సార్లు జరగడం మరియు అది క్లాజులు 44, 45 మరియు 55 (ఎ) ప్రకారం ఉల్లంఘన కిందకు వస్తుందని వెల్లడిస్తుంది.

9. కార్పోరేషన్ నుండి లిఖిత పూర్వక అనుమతి లేకుండా డీలర్ షిప్ నిర్మాణాన్ని మర్చినట్టుగా అంగీకరించారని 10-07-2000న పిటిషనరు షోకాజ్ నోటీసుకు సమాధానం ఇచ్చారు . పొరపాటు గ్రహించిన తర్వాత , మరియు తన భాగస్వామికి డబ్బు తిరిగి ఇచ్చేశాడని మరియు తన పర్యవేక్షణలో డీలర్ షిప్ పూర్తిగా ఏకైక యజమాని చేతిలో నిర్వహించబడుతోందని నివేదించారు.

అతను ఒప్పందంలోని క్లాజు 55 ప్రకారం తనను తాను సరిదిద్దుకున్నాడు.

10. కానీ డీలర్ షిప్ ఒప్పందములోని 44, 45 మరియు 55 (ఎ) మరియు (కె) నిబంధనలను ఉల్లంఘించినట్లుగా పరిగణించి , ప్రతివాది ఒప్పందాన్ని రద్దు పరిచారు.

11. డీలర్ షిప్ ఒప్పందంలోని క్లాజ్ 55 (ఎ) ప్రకారం, ఒప్పందాల ఉల్లంఘనలను పరిష్కరించడానికి ప్రతివాది 4 రోజులు సమయం ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాడని పిటిషనరు వాదన . అయితే, అటువంటి అవకాశం గల 7 సంవత్సరాల గడువు లోపం ఉల్లంఘనలు మాఫీ చేయడం అతిక్రమణలకు సమానమవుతుందన్న కారణంగా , పైన పేర్కొన్న నిబంధనలు కూడా ఒప్పందాన్ని రద్దు చేయలేవు . అతను ఈ వాదనను మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) ముందు, అలాగే దిగువ కోర్టులోను నివేదించినా అతను లేవనెత్తిన అంశాలను పరిష్కరించడంలో వాళ్లు విఫలమయ్యారు.

12. మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) తీర్పు (అవార్డు) పరిశీలించినపుడు, అది ఎటువంటి హేతుబద్ధత లేకుండా ఉంది.

క్లెయిమ్ దారు వాదనలకు మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) అసలు సమాధానమే ఇవ్వలేదు.క్లెయిమ్ స్టేట్ మెంట్ ను దాఖలు చేసిన తర్వాత వాయిదాలు కోరిన క్లెయిమ్ దారు తన ముందు హాజరు కాకపోవడంతో 15-05-2006న అతన్ని ఏక పక్షీయంగా ఉంచేశారు కానీ తరువాత అతను హాజరై తనను ఏక పక్షీయంగా ఉంచిన ఉత్తర్వును కొట్టివేయాల్సింది గాను , మరియు తను తన ఇష్ట ప్రకారం సూచించి మరో మధ్యవర్తిని (ఆర్బిట్రేటర్) ఇంకా అదనంగా మరో (3వ) మధ్యవర్తి (అంపైర్) ను నియోగించాల్సిందిగా కోరుతూ రెండు పిటిషన్లు దాఖలు చేశారు .

అయితే, ఆ రెండు పిటిషన్లు 05-06-2009న కొట్టివేయబడ్డాయి.

ఆయన తన ముందున్న క్లెయిమ్ స్టేట్ మెంట్ లో క్లెయిమ్ దారు పేర్కొన్న అభ్యంతరాలను పరిశీలించలేదు .వివేకవంతుడైన చీఫ్ జడ్జి , సిటీ సివిల్ కోర్టు డీలర్ షిప్ ఒప్పందంలో పేర్కొన్న 44, 45 (1) మరియు (2) క్లాజులను పేర్కొంటూ కార్పోరేషన్ అనుమతి లేకుండా పిటిషనరు వ్యాపార సంస్థ నిర్మాణాన్ని మార్చలేదని , అందువల్ల అది ఒప్పందంలోని క్లాజు 45 (2)ను ఉల్లంఘించడమే అవుతుందని అభిప్రాయపడుతూ తీర్పు (అవార్డు)ను సమర్థించారు.

ఆయన డీలర్ షిప్ ఒప్పందంలోని క్లాజ్ 55 (ఎ)ను చర్చించనే లేదు. అది ఈ కింది విధంగా ఉంది;

> "55. ఇందులో విరుద్ధంగా ఏమి ఉన్నప్పటికి , ఈ క్రింది సంఘటనలలో ఏదైనా జరిగిన వెంటనే లేదా తరువాత ఎప్పుడైనా ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకోవడానికి కార్పొరేషన్ పూర్తి స్వేచ్ఛ కలిగి ఉంటుంది, అవి:
>
> a) ఎ) ఒక వేళ డీలర్ ఒప్పందంలోని నిబంధనలు మరియు నిబంధనలలో ఏదైనా ఉల్లంఘించినట్లయితే మరియు ఆ విషయంలో కార్పొరేషన్ నుండి లిఖిత పూర్వక నోటీసు అందిన 4 రోజుల లోపు సదరు ఉల్లంఘనకు సరిదిద్దడంలో విఫలమైతే.
>
> b) బి) XXX
> c) సి) XXX

d) డి) XXX
e) ఇ) XXX
f) ఎఫ్) XXX
g) జి) XXX
h) హెచ్) XXX
i) ఐ) XXX
j) జె) XXX

k) కె) డీలర్ గా నియామకం కోసం ఇచ్చిన దరఖాస్తులో ఏదైనా విషయానికి సంబంధించిన సమాచారం అవాస్తవమని లేదా తప్పు అని కనుగొనబడితే.

13. ఆ విధంగా మధ్యవర్తి (ఆర్బిట్రేటర్ ) అలాగే చీఫ్ జడ్జి తన కేసుకు ఒప్పందంలోని క్లాజ్ 55 (ఎ)ను వర్తింపజేయడం , రద్దు పరచడం , ప్రతి బంధకం వంటి అంశాలపై తను లేవనెత్తిన వాదనలను చర్చించడంలో విఫలమయ్యారు.

14. అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది ఎటువంటి కారణాలను పేర్కొనకపోయినట్లయితే మధ్యవర్తిత్వ తీర్పు (అవార్డు) రద్దు పరచవచ్చన్న అంశం గౌరవనీయ సర్వోన్నత **న్యాయస్థానం మెసర్స్ సోమ్ దత్ బిల్డర్స్ లిమిటెడ్ వర్సెస్ స్టేట్ ఒఫ్** కేరళ (ఎ ఐ ఆర్ 2009 యస్.సి. (సప్లిమెంట్) 2388) కేసులో వెలువరించిన తీర్పును ప్రస్తావించారు .గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఈ కింది విధంగా చెప్పింది:-

21. 21. సెక్షన్ 31 (3) ప్రకారం – (ఎ) ఇరు పక్షాలు ఎటువంటి కారణాలను ఇవ్వాల్సిన అవసరం లేదని అంగీకరించినట్లయితే లేదా (బి) సెక్షన్ 30 కింద మధ్యవర్తిత్వ తీర్పు (ఆర్బిట్రల్ అవార్డు ) అయితే తప్ప , మధ్య వర్తిత్వ తీర్పు దాని ఆధారంగా ఉన్న కారణాలను పేర్కొనాలి .ప్రస్తుత కేసు క్లాజులు (ఎ) మరియు (బి) పరిధిలోకి రాదన్న విషయంలో ఎటువంటి వివాదము లేదు .ఈ పరిస్థితులలో , క్లెయిమ్ 1 మరియు 4 బిలకు సంబంధించి మధ్యవర్తిత న్యాయస్థానం (ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ ) వెలువరించిన తీర్పునకు (అవార్డు) మద్దతుగా కారణాలను పేర్కొనడం తప్పనిసరి . శాసనపరమైన ఆదేశం ప్రకారం , తీర్పునకు (అవార్డు) మద్దతుగా కారణాలను తెలియజేయడం మధ్యవర్తిత్వ న్యాయస్థానానికి (ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ ) ఇప్పుడు అవశ్యక ం. చట్టం 1996 యునైటెడ్ నేషన్స్ కమిషన్ ఆన్ ఇంటర్ నేషనల్ ట్రేడ్ లా (అన్సీట్రాల్) మోడల్ చట్టం పైన ఆధారపడి ఉందన్న విషయం ఇక్కడ గమనించాలి మరియు అందులో అవార్డు పై ఆధారపడి కారణాలను తెలియ జేయాలనే నిబంధన ఉంది.

యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మోహన్ లాల్ కపూర్ [(1970)2 యస్.సి.సి.836) కేసులో ఈ కోర్టు కొన్ని ముగింపులు వాస్తవ నిర్ణయాల లింకుల మీద ఆధారపడి ఉంటాయి అని చెప్పింది.

22. ఊల్ కాంబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వర్సెస్ వూల్ కాంబర్స్ వర్కర్స్ యూనియన్ అండ్ అనదర్ (ఎఐఆర్ 1973 యస్.సి.2758) కేసులో ఈ కోర్టు కింది విధంగా పేర్కొంది:

“......న్యాయబద్ధమైన మరియు అర్ధ న్యాయ సంబంధి అధికారులు ప్రారంభంలో తమ అధికారం చలామణి చేసేటప్పుడు వాళ్ల నిర్ణయాలకు మద్దతుగా అనేక కారణాల రీత్యా పర్యవసానలను పేర్కొనడం ఆవశ్యకం . మొదటిది, నిర్ణయాలకు చేరుకోవడంలో తెలియని న్యాయ విరుద్ధమైన

---

[1] ఏఐఆర్ 2009 ఎస్సీ (సప్లై) 2388

లేదా సముచితం కాని ధోరణిని నివారించడానికి గణించబడుతుంది.కారణాల కోసం చేసే అత్యంత అన్వేషణ అధికారాన్ని అప్రమత్తం చేస్తుంది మరియు వ్యక్తిగత పక్షపాతం లేదా ముగింపులో అన్యాయంగా అనుచితమైన నిర్ణయావకాశాలను తగ్గిస్తుంది. ఒక సబబయిన వ్యక్తి న్యాయం గాను మరియు చట్ట బద్ధంగా పరిగణించే కారణాలను అధికారం తెలియజేస్తుంది మరియు అసందర్భ లేదా సబంధం లేని పరిశీలనలను వదిలి వేస్తుంది. ”

22. 23. ఎస్.ఎన్. ముఖర్జీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా [(1990) ఎస్.సి.సి.594] కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఈ కింది కారణాలను నమోదు చేసింది :

(i) అధికారం ద్వారా పరిశీలనకు హామీ ; (ii) నిర్ణయాలలో స్పష్టత ప్రవేశ పెట్టడం ; మరియు (iii) నిర్ణయం తీసుకోవడంలో ఏక పక్ష అవకాశాలను తగ్గించడం.

25. సెక్షన్ 31(3) కింద మధ్యవర్తిత తీర్పు (ఆర్బిట్రల్ అవార్డు) కు మద్దతుగా కారణాల ఆవశ్యకత వట్టి లాంఛన ప్రాయం మాత్రమే కాదు .ఇది మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ ద్వారా వివాదాన్ని న్యాయబద్దమైన మరియు చట్టబద్దమైన పరిశీలనకు హామీ ఇస్తుంది .మధ్యవర్తిత ట్రిబ్యునల్ (ఆర్బిట్రల్ ట్రిబ్యునల్ ) ఒక న్యాయస్థానం లా తీర్పు వ్రాయాలని గాని దాని నిర్ణయాలకు మద్దతుగా విస్తృత మరియు వివరణాత్మక కారణాలను అందించాలని అశించదు . అయితే పార్టీలు సమర్పించిన నివేదనలను గమనించడం లేదా పత్రాలను నిర్ధేశించడం మాత్రమే మధ్యవర్తిత్వ న్యాయస్థానం (ఆర్బిట్రరి ట్రిబ్యునల్ ) ఇవ్వవలసిన కారణాలకు ప్రత్యామ్నాయం కాదు . ఇవి ఎంత క్లుప్తంగా ఉన్నప్పటికీ , ఒక నిర్ధిష్ట ముగింపుకి దారి తీసే ఆలోచనా విధానాన్ని ప్రతిబింబించేలా కారణాలు తప్పని

సరిగా తీర్పులో (అవార్డులో) సూచించబడాలి.64 (1996) డియల్టి 553 సెక్షన్ 31(3) అవసరాన్ని సంతృప్తి పరచడానికి, అవార్డుపై ఆధారపడిన మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ (ఆర్బిట్రరి ట్రిబ్యునల్) ద్వారా కారణాలను తప్పనిసరిగా పేర్కొనాలి ; కారణాల అవసరం కారణంగా అటువంటి తీర్పు (అవార్డు) న్యాయత: లోపభూయిష్టమవుతుంది.మేము పైన చర్కించిన దానిలో, మధ్యవర్తిత న్యాయస్థానం (ఆర్బిట్రల్ ట్రిబ్యునల్) 18 నెలల పాటు యజమాని పొడిగించిన గడువు క్లెయిమ్ దారుకు ఆరోపించ దగ్గ కారణాల వల్ల జరిగిందనడానికి లేదా ఎటువంటి కారణాలను పేర్కొనలేదని గమనించడంలో హైకోర్టు పొరపాటు పడిందని చెప్పలేము.

15. ఓ.ఎన్.జి.సి లిమిటెడ్ వర్సెస్ సఫైప్స్ లిమిటెడ్ [(2003) యస్.సి.సి.705] గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం మధ్యవర్తిత్వ తీర్పు (ఆర్బిట్రల్ అవార్డు ) కాంట్రాక్టు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని పేర్కొంది.కాంట్రాక్టు నిర్మాణం కోసం , ఒప్పందలో ఉపయోగించిన పదాల ద్వారా పార్టీల ఉద్దేశాన్ని సేకరించాలి.

16. ప్రస్తుత కేసులో , కాంట్రాక్టు నిబంధనాలను మధ్యర్తి (ఆర్బిట్రేరర్), అలాగే చీఫ్ జడ్జి కూడా పరిగణనలోకి తీసుకోలేదు . అంతేకాదు, ఈ విషయంలో పిటిషనరు లేవనెత్తిన వాదనలను కూడా వారు పరిశీలించలేదు.

17. ఒక పత్రాన్ని ప్రాధమికంగా అందులో ఉన్న నిబంధనలు మరియు షరతుల ఆధారంగా అన్వయించుకోవాలి మరియు ఒక పత్రాన్ని అర్ధం

చేసుకునేటప్పుడు దాని **రచయిత ఉపయోగించని పదాలను న్యాయస్థానం ఉపయోగించకూడదన్న అంశంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండ్ అండర్**వర్సెస్ ములా[3] సహకారి సాకర్ కర్కనా లిమిటెడ్ (ఎ ఐఆర్ 2007 యస్ సి . 2361(1) కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును అప్పీలుదారు తరపున విద్యావంతుడైన న్యాయవాది వివరించారు.

18. 9, 22, 26 ఇంకా 31 క్లాజులలో పేర్కొన్న విధంగానూ మరియు వాళ్లు సమ్మతించిన విధంగానూ జరిగే సంఘటనలు తప్ప కాంట్రాక్టును రద్దు చేయలేమన్న విషయానికి సంబంధించి విద్యావంతుడైన న్యాయవాది పైన పేర్కొన్న తీర్పును నివేదించారు.

19. అ సంబద్ధ , ఆధార రహిత కారణాలతో కాంట్రాక్టు గనక రద్దు పరచినట్లయితే ఆ ఉత్తర్వులను **ఉపేక్షించడానికి అర్హమైనవి అన్న అ ంశం పైన హర్బన్సల్ సాహ్నియా అండ్ అనదర్ వర్సెస్** (2003)2 యస్ .సి.సి.107 కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కూడా ఆయన తెలిపారు.

---

[2] (2003) ఎస్సిసి 705

[3] ఎయిర్ 2007 ఎస్సీ 2361 (1)

20. మరోవైపు, 1వ ప్రతివాది తరపు న్యాయవాది వాదనలను వినిపిస్తూ రద్దు దస్తావేజు స్టాంప్ పేపర్ మీద రాసి ఇవ్వలేదని , అందువలన అది పరిశీలించలేమని మరియు అది కేసు ప్రయోజనం కోసం మాత్రమే కల్పించారని నివేదించారు.

**21.** అయితే, ప్రతివాది ఈ వాదనను మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) వద్ద గాని , వివేకవంతుడైన చీఫ్ జడ్జి ముందు గాని లేవనెత్త లేదు కాబట్టి సదరు వాదనను అంగీకరించలేము.1వ ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వర్సెస్ అమృత్సర్ గ్యాస్ సర్వీసెస్ అండ్ ఆదర్స్ (1991(1) యస్.సి.సి. 533) కేసును ప్రస్తావిస్తూ గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ప్రతివాది – **కార్పోరేషన్ స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్ లోని సెక్షన్ 1491)కి విరుద్ధంగా అతిక్రమించినప్పటికి డీలర్ షిప్ ఒప్పందాన్ని పునరుద్ధరించాలనే పరిహారం మంజూరు చేయలేమని చెప్పిందని వివరించారు**

[4] (2003) 2 ఎస్సీసీ 107

గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఈ కింది విధంగా చెప్పింది[5]

> "12 .... స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్ లోని సెక్షన్ 14, సబ్-సెక్షన్ (1) నిర్ధిష్టంగా అమలు చేయలేని ఒప్పందాలను పేర్కొంటుంది. ' దాని స్వభావం నిర్ణయించదగిన ఒప్పందం' వీటిలో ఒకటి .ప్రస్తుత సందర్భంలో కూడా ఇది ఆకర్షించబడవచ్చు , ఎందుకంటే తీర్పు (అవార్డు)లోనే పేర్కొన్న కారణాలతో దాని స్వభావాన్ని బట్టి నిర్ణయించదగినదన్న కారణాలను తీర్పు (అవార్డు)లోనే పేర్కొన్నందున క్లాజ్ (సి) స్పష్టంగా వర్తిసుంది.
> ఇది అప్పీలుదారు - కార్పోరేషన్ ద్వారా ఉల్లంఘనకు పాల్పడినట్లు కనుగొనబడినపుడు కూడా పంపిణీదారుని పునరుద్దరణ ఉపశమనాన్ని మంజూరు చేయడం వలన స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్ సెక్షన్ 14(1) లోని ఆదేశం మరియు అక్కడ తీర్పు (అవార్డు) ను పరిశీలించినంతనే శాసనగతమైన పొరపాటు స్పష్టంగా కనిపిస్తుంది . అందువల్ల, అవార్డులో ఈ ఉపశమనం మంజూరికి హేతుబద్ధత లేదు."

22. 22. 1వ ప్రతివాది తరపు విద్యావంతుడైనన్యాయవాది వాదనలను వినిపిస్తూ నోటీసు కాలపరిమితికి పరిహారం మాత్రమే మంజూరు చేయాల్సిన ఏకైక పరిహారం, కానీ ప్రస్తుత కేసులో పిటిషనరుకు నోటీసు కూడా జారీ చేసి ఉండడంతో , సదరు పరిహరానికి కూడా అతను అర్హుడు కాదు.

---

[5] 1991 (1) ఎస్సీసీ 533

23. ఈ. వెంకట కృష్ణ వర్సెస్ ఇండియన్ ఆయిల్ కొర్పోరేషన్ లిమిటెడ్ (2000(7)సిసి 764) **కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం ఇదే విధమైన అంశం మీద** ఈ కింది విధంగా తీర్పు ఇచ్చింది :

> " డిస్ట్రిబ్యూటర్ షిప్ పునరుద్ధరణ ప్రశ్న ఈ ఒప్పందం కింద ఉత్పన్నం కాదు .అందువల్ల, మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) పొరపాటు చేశారని , వాస్తవానికి 1వ ప్రతివాదికి డిస్ట్రిబ్యూటర్ షిప్ పునరుద్ధరించాల్సిందిగా ఆదేశించడానికి ఆయనకు అధికారం లేదు. "

24. రాజస్థాన్ బ్రూవరీస్ లిమిటెడ్ వర్సెస్ స్ట్రోహ్ బ్రువరీ కంపెనీ (ఎఐఆర్ 2000 ఢిల్లీ 450) **కేసులో గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును ఆయన ప్రస్తావించారు:**

> "ఒప్పందాల స్వభావాన్ననుసరించి, ఒప్పందాన్ని రద్దు చేయడానికి ఏదో ఒక పక్షానికి అధికారం మరియు అనుమతుల నిర్దిష్ట నిబంధన లేకున్నా , అందులో పేర్కొన్న సంఘటనలు కొన్ని జరిగినపుడు ప్రస్తుత కేసులో ఒప్పందాలను ప్రతివాది రద్దు పరచవచ్చు . ఇది ప్రైవేట్ వాణిజ్య వ్యవహారం కావడం మూలాన ఎటువంటి
> కారణము చెప్పకుండానే సహేతుకమైన నోటీసు జారీ చేయడం ద్వారా దానిని రద్దు పరచవచ్చు,గరిష్టంగా, రద్దు చట్టపరంగా తప్పు

గాని లేదా ఒప్పందం ప్రకారం ఏదైనా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు కనుగొనబడినట్లయినా, లేదా ఇరు పక్షాల మధ్య అవగాహన లేదా మారేతర కారణంతోనైనా తప్పుగా రద్దు చేసిందునందుకు అప్పీలుదారుల యొక్క పరిష్కారం పరిహారం పొందడమే , కానీ క్లెయిమ్ చేయకూడదు మరియు ఈ దృక్పధంతో అప్పీలుదారు ఒప్పందాన్ని నిర్దిష్టంగా అమలు చేయాలని ఇంజంక్షన్ ద్వారా కోరడం సమంజసమే అంటూ సింగిల్ జడ్జి నిర్ణయానికి రావడమన్నది సమర్ధనియమే .అయితే, ఒక ఒప్పందానికి సంబంధించి , అటువంటి ఇంజంక్షన్ స్వభావ రీత్యా నిర్ధారింపదగినది.దరఖాస్తు ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్ లోని సెక్షన్ 9 (ii) (ఎ)లోని నిబంధనల ప్రకారం ఉండడం వలన స్పెసిపిక్ రిలీఫ్ యాక్ట్ కారణంగా ఉపశమనం లభించలేదు.

---

[6] 2000 (7) సి సి 764

ఏఐఆర్ 2000 ఢిల్లీ 450

చట్టంలోని సెక్షన్ 9లోని ఇతర నిబంధనలు ఒప్పందానికి వర్తించవు, అది ప్రత్యేకంగా అమలు చేయడానికి, అభ్యర్ధించడానికి సంబంధించి నిర్ణయించబడుతుంది.”

25. ఆవిధంగా, 1వ ప్రతివాది తరపున విద్యావంతుడైన

న్యాయవాది కూడా ఒప్పందంలోని నిబంధనలను విద్యావంతుడైన మధ్యవర్తి

(ఆర్బిట్రేటర్) అలాగే వివేకవంతుడైన చీఫ్ జడ్జి సముచిత రీతిలో అన్వయించలేదని అంగీకరించాడు, కానీ అక్రమ రద్దు వ్యవహారానికి సంబంధించి పరిహారం కోరడం మరియు షరతుల ప్రకారం ఒప్పందం మంజూరు చేయడమే అప్పీలుదారునికి నివారణ మార్గం.

26. అందువల్ల, 1వ ప్రతివాది – కార్పోరేషన్ నుండి లిఖిత పూర్వక నోటీసు అందుకున్న నాలుగు రోజుల్లోగా అప్పీలుదారు చేసిన ఉల్లంఘనను పరిష్కరించారనే ఒప్పందం మరియు క్లాజు –55 (ఎ)ను విద్యావంతుడైన మధ్యవర్తి (ఆర్బిట్రేటర్), అలాగే చీఫ్ జడ్జి కూడా నిర్ణయం తీసుకోవడంలో విఫలమయ్యారన్న విషయం పరిగణనలోకి తీసుకుని, ఒప్పందాన్ని అర్ధాంతరంగా రద్దు చేయడం ద్వారా అతను తన జీవనోపాధిని కోల్పోయాడు ఇంకా క్లెయిమెంట్ లేవనెత్తిన వాదనలను మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) చర్చించకుండా నాన్ – స్పికింగ్ ఆర్డర్ వెలువరించారని మరియు చీఫ్ జడ్జి కూడా అప్పీలుదారు నివేదించిన వాదనలను పరిష్కరించడంలో విఫలమవడంతో వివేకవంతుడైన సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) 23-07-2007న జారీ చేసిన తీర్పు (అవార్డు)ను స్థిర పరుస్తూ 24-07-2009న ఆర్బిట్రేషన్ ఓపి నెంబరు

1734/2004లో వెలువరించిన తీర్పును రద్దు చేయడం సముచితమని భావించడమైనది.

ఫలితంగా మధ్యవర్తి (ఆర్బిట్రేటర్) 23-07-2007న జారీ చేసిన తీర్పు (అవార్డు)ను స్థిరపరుస్తూ సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జి 24-07-2009న ఆర్బిట్రేషన్ ఓపి నంబరు .1734/2007లో వెలువరించిన ఉత్తర్వులను రద్దుపరుస్తూ సివిల్ మిస్లేనియస్ అప్పీలు అనుమతించడమైనది.

ఇతర పిటిషన్లు ఏవైనా పెండింగులో ఉన్నట్లయితే అవి ముగించినట్లుగా తీర్పు చేయడమైనది.

**న్యాయమూర్తి పి.నవిన్ రావు**

**న్యాయమూర్తి జి.రాధా రాణి,**

**22 ఫిబ్రవరి, 2022**